ఓం శ్రీ పరమాత్మనే నమః

అథ తృతీయోఽధ్యాయః - కర్మయోగః

అర్జున ఉవాచ

1 జ్యాయసీచేత్ కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన।

తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ।

జ్యాయసీ - చేత్ -కర్మణః - తే - మతా - బుద్ధిః - జనార్దన

తత్-కిం-కర్మణి-ఘోరే-మాం-నియోజయసి-కేశవ

జనార్ధన = కృష్ణా, బుద్ధిః = జ్ఞానము, కర్మణః = కర్మకంటెను, జ్యాయసీ = మేలైనది, తే = నీ, మతా చేత్ = అభిప్రాయములో, కేశవ = శ్రీకృష్ణా, తత్ =అప్పుడు, ఘోరే = భయంకరమైన, కర్మణి = కర్మయందు, మాం =నన్ను, కిం నియోజయసి = ఏల నియోగించితివి ?

అర్జునుడు పలికెను - ఓ కృష్ణా! నీ అభిప్రాయమునుబట్టి కర్మకంటెను జ్ఞానమే శ్రేష్ఠమైనచో, భయంకరమైన ఈ యుద్ధకార్యమునందు నన్నేల నియోగించుచున్నావు ?

2 వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే।

తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్।

వ్యామిశ్రేణ - ఇవ - వాక్యేన - బుద్ధిం - మోహయసి- ఇవ-మే

తత్- ఏకం-వద-నిశ్చిత్య -యేన-శ్రేయః-అహం- ఆప్నుయాం

వ్యామిశ్రేణ ఇవ = కలిసిపోయినట్లున్న, వాక్యేన = మాటలలో, మే = నా, బుద్ధిం = బుద్ధిని, మోహయసి ఇవ = భ్రమింప చేయుచున్నావు, అహం = నేను, యేన = దేనిచేత, శ్రేయః = శ్రేయమును, ఆప్నుయాం =పొందుదునో, తత్ = అట్టి, ఏకం = ఒక్కదానిని, నిశ్చిత్య = నిశ్చయించి, వద = చెప్పుము.

కలగాపులగమువంటి నీ మాటలతో నా బుద్ధి భ్రమకు లోనగునట్లు చేయుచున్నావు. కనుక నాకు శ్రేయస్కరమైన ఒక మార్గమును నిశ్చయముగా చెప్పుము.

Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

శ్రీభగవాన్ ఉవాచ

3 లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ।

లోకే-అస్మిన్-ద్వివిధా-నిష్ఠా-పురా-ప్రోక్తా-మయా-అనఘ
జ్ఞానయోగేన-సాంఖ్యానాం-కర్మయోగేన-యోగినాం

అనఘ=పాపరహితుడవగు అర్జునా, అస్మిన్= ఈ, లోకే= లోకమునందు, పురా=పూర్వము, మయా=నాచే, సాంఖ్యానాం = సాంఖ్యులకు, జ్ఞానయోగేన= జ్ఞానయోగముచేతను, యోగినాం = యోగులకు, కర్మయోగేన= కర్మయోగముచేతను, ద్వివిధా= రెండువిధములగు, నిష్ఠా= నిష్ఠ, ప్రోక్తా= చెప్పబడినది.

శ్రీభగవానుడు పలికెను - ఓ పాపరహితుడవైన అర్జునా! ఈ లోకమున రెండు నిష్ఠలు గలవు. వానిలో సాంఖ్యయోగులకు జ్ఞానయోగముద్వారా యోగులకు కర్మయోగముద్వారా నిష్ఠకలుగును.

4 న కర్మణామనారంభాత్ నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే ।
న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి ।

న-కర్మణాం-అనారంభాత్-నైష్కర్మ్యం-పురుషః-అశ్నుతే
న-చ-సంన్యసనాత్- ఏవ-సిద్ధిం-సమధిగచ్ఛతి

పురుషః=మనుజుడు, కర్మణాం=కర్మలయొక్క, అనారంభాత్=చేయకపోవు టవలన, నైష్కర్మ్యం= నైష్కర్మ్యమును, న అశ్నుతే = పొందడు, సంన్యసనాత్ ఏవ = కర్మలను మాత్రము త్యజించుటవలననే, సిద్ధిం = సిద్ధిని, న సమధిగచ్ఛతి చ = పొందుటయును లేదు.

మనుష్యుడు కర్మలను చేయకపోవుటవలన యోగనిష్ఠాసిద్ధి అతనికి లభింపదు. అట్లే కేవలము కర్మలను త్యజించినంత మాత్రమున సిద్ధిని అనగా సాంఖ్యనిష్ఠను అతడు పొందడు.

Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

5 న హి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్।

కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః।

న-హి-కశ్చిత్-క్షణం-అపి-జాతు-తిష్ఠతి-అకర్మకృత్

కార్యతే-హి-అవశః-కర్మ-సర్వః-ప్రకృతిజైః-గుణైః

కశ్చిత్= ఎవడును, జాతు = ఒకప్పుడును, క్షణమపి = క్షణమైనను, అకర్మకృత్= కర్మచేయనివాడై, న తిష్ఠతి హి = ఉండలేడు, ప్రకృతిజైః= ప్రకృతివలన బుట్టిన, గుణైః= గుణములచేత, సర్వః= ప్రతివాడును, అవశః=అవశుడై, కర్మ = కర్మమును, కార్యతే హి = చేయింపబడుచున్నాడు.

ఎవడైనను ఏ కాలమునందైనను క్షణమాత్రముగూడ కర్మను ఆచరింపకుండ ఉండలేడు. మనుష్యులందరును ప్రకృతిసిద్ధమైన గుణములకు లోబడి కర్మలను చేయుటకు బాధ్యులగుదురు. ప్రతివ్యక్తియు అస్వతంత్రుడై కర్మను ఆచరింపవలసియే యుండును.

6 కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్।

ఇంద్రియార్థాన్ విమూఢాత్మా మిథ్యాచారః స ఉచ్యతే।

కర్మేంద్రియాణి-సంయమ్య-యః- ఆస్తే-మనసా-స్మరన్

ఇంద్రియార్థాన్-విమూఢాత్మా-మిథ్యాచారః-సః- ఉచ్యతే

యః= ఎవడు, కర్మేంద్రియాణి = కర్మేంద్రియములను, సంయమ్య = బిగబట్టి, మనసా= మనస్సుచేతను, ఇంద్రియార్థాన్=శబ్దాది విషయములను, స్మరన్=స్మరించుచు, ఆస్తే= ఉండునో, సః=వాడు, విమూఢాత్మా= వివేకము లేనివాడు, మిథ్యాచారః=కపటియును అని, ఉచ్యతే=చెప్పబడుచున్నాడు.

బలవంతముగా, బాహ్యముగా ఇంద్రియవ్యాపారములను నిగ్రహించి, మానసికముగా ఇంద్రియవిషయములను చింతించునట్టి మూఢుని డంభాచారి అని కపటుడు అని అంటారు.

7 యస్త్విన్ద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున।

కర్మేంద్రియైః కర్మయోగమ్ అసక్తః స విశిష్యతే।

యః-తు- ఇంద్రియాణి-మనసా-నియమ్య- ఆరభతే-అర్జున

కర్మేంద్రియైః-కర్మయోగం-అసక్తః-సః-విశిష్యతే

అర్జున=అర్జునా, యః తు = ఎవడయితే, ఇంద్రియాణి = ఇంద్రియములను, మనసా=మనస్సుచేత, నియమ్య= నియమించి, కర్మేంద్రియైః= కర్మేంద్రియములచేతను, కర్మయోగం=కర్మయోగమును, అసక్తః= ఆసక్తిలేనివాడై, ఆరభతే=చేయునో, సః=వాడు, విశిష్యతే=అధికుడగుచున్నాడు.

అర్జునా! మనస్సుతో ఇంద్రియములను వశపఱచుకొని, అనాసక్తుడై ఇంద్రియములద్వారా కర్మయోగాచరణమును కావించు పురుషుడుత్తముడు.

8 నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః।

శరీరయాత్రాఽపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః।

నియతం-కురు-కర్మ-త్వం-కర్మ-జ్యాయః-హి-అకర్మణః

శరీరయాత్రా-అపి-చ-తే-న-ప్రసిద్ధ్యేత్-అకర్మణః

త్వం=నీవు, నియతం=నియతమైన, కర్మ=కర్మను, కురు=చేయుము, అకర్మణః=కర్మచేయకుండుటకంటెను, కర్మ=కర్మ, జ్యాయః హి=శ్రేష్ఠముకదా, అకర్మణః=కర్మచేయని, తే=నీకు, శరీరయాత్రా అపి చ=శరీరయాత్రయును, న ప్రసిద్ధ్యేత్=సిద్ధింపదు.

నీవు శాస్త్రవిహితకర్తవ్యకర్మలను ఆచరింపుము. ఏలనన కర్మలను చేయకుండుటకంటెను చేయుటయే మేలుగదా! కర్మలను ఆచరింపనిచో నీ శరీరయాత్రగూడ సిద్ధింపదు.

9 యజ్ఞార్థాత్ కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః ।
తదర్థం కర్మ కౌంతేయ ముక్తసంగః సమాచర ।

యజ్ఞార్థాత్-కర్మణః-అన్యత్ర-లోకః-అయం-కర్మబంధనః
తదర్థం-కర్మ-కౌంతేయ-ముక్తసంగః-సమాచర

కౌంతేయ-అర్జునా, యజ్ఞార్థాత్=యజ్ఞార్థమైన, కర్మణః=కర్మకంటెను, అన్యత్ర=అన్యమగు కర్మల వలనను, అయం= ఈ, లోకః=లోకము, కర్మబంధనః=కర్మమే బంధముగా గలది, తదర్థం=యజ్ఞము కొరకు, ముక్తసంగః=సంగమును విడిచినవాడవై, కర్మ= కర్మమును, సమాచర=చక్కగా ఆచరింపుము.

ఓ అర్జునా ! యజ్ఞార్థము చేయబడు కర్మలలో గాక ఇతర కర్మలయందు నిమగ్నులగుటవలన మనుష్యులు కర్మ బంధములలో చిక్కుపడుదురు. కనుక నీవు ఆసక్తిరహితుడవై యజ్ఞార్థమే కర్తవ్యకర్మలను చక్కగా ఆచరింపుము.

10 సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వమ్ ఏషవోఽస్త్విష్టకామధుక్ ।

సహయజ్ఞాః-ప్రజాః-సృష్ట్వా-పురా- ఉవాచ-ప్రజాపతిః
అనేన-ప్రసవిష్యధ్వం- ఏషః-వః-అస్తు- ఇష్టకామధుక్

ప్రజాపతిః=బ్రహ్మ, పురా=పూర్వము, సహయజ్ఞాః=యజ్ఞములతోగూడిన, ప్రజాః=ప్రజలను, సృష్ట్వా=సృజించి, ఉవాచ=పలికెను, అనేన=దీనిచేతను, ప్రసవిష్యధ్వం=వృద్ధిచెందుడు, ఏషః= ఈ యజ్ఞము, వః=మీకు, ఇష్టకామధుక్= ఇష్టములను ఇచ్చునది, అస్తు= అగుగాక.

కల్పాదియందు బ్రహ్మదేవుడు యజ్ఞసహితముగ ప్రజలను సృష్టించి, మీరు ఈ యజ్ఞములద్వారా వృద్ధిచెందుడు. ఈ యజ్ఞములు మీకు కామధేనువువలె కోరిన కోర్కెలనెల్ల తీర్చునది అగుగాక.

11 దేవాన్ భావయతానేన తే దేవా భావయంతు వః ।

పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ ।

దేవాన్-భావయత-అనేన-తే-దేవాః-భావయంతు-వః

పరస్పరం-భావయంతః-శ్రేయః-పరం-అవాప్స్యథ

అనేన=వీనిద్వారా, దేవాన్=దేవతలను, భావయత=భావింపుడు, తే దేవాః= దేవతలు, వః=మిమ్ము, భావయంతు=భావింతురుగాక, పరస్పరం= ఒకరినొకరు, భావయంతః= భావించుచున్నవారలై, పరం=శ్రేష్ఠమైన, శ్రేయః=శ్రేయమును, అవాప్స్యథ= పొందగలరు.

ఈ యజ్ఞముల ద్వారా మీరు దేవతలను తృప్తిపఱచుడు. మఱియు ఆ దేవతలు మిమ్ములను అనుగ్రహింతురు. నిస్వార్థభావముతో మీరు పరస్పరము సంతృప్తిపఱుచుకొనుచు పరమశ్రేయస్సును పొందగలరు.

12 ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః ।

తైర్దత్తానప్రదాయైభ్యో యోభుంక్తే స్తేన ఏవ సః ।

ఇష్టాన్-భోగాన్-హి-వః-దేవాః-దాస్యంతే-యజ్ఞభావితాః

తైః-దత్తాన్-అప్రదాయ- ఏభ్యః-యః-భుంక్తే- స్తేనః - ఏవ- సః

యజ్ఞభావితాః= యజ్ఞములచేత సంభావింపబడినట్టి, దేవాః= దేవతలు, వః=మీకొరకు, ఇష్టాన్= ఇష్టములైన, భోగాన్=భోగములను, దాస్యంతేహి = ఇవ్వగలరు, తైః=వారిచేత, దత్తాన్= ఇవ్వబడినవానిని, ఏభ్యః=వీరికొరకు, అప్రదాయ= ఇవ్వక, యః= ఎవడు, భుంక్తే= భుజించునో, సః= వాడు, స్తేన ఏవ=చోరుడే

యజ్ఞములద్వారా సంతృప్తిని పొందిన దేవతలు మానవులకు అయాచితముగనే ఇష్టములైన భోగములను ప్రసాదించెదరు. ఈ విధముగ దేవతలచే అనుగ్రహింపబడిన ఈ భోగములను ఆదేవతలకు నివేదనచేయక తానే అనుభవించువాడు నిజముగా చోరుడగును.

13 యజ్ఞశిష్టాశినః సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః।

భుంజతే తే త్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్।

యజ్ఞశిష్టాశినః-సంతః-ముచ్యంతే-సర్వకిల్బిషైః

భుంజతే-తేతు-అఘం-పాపాః-యే-పచంతి- ఆత్మకారణాత్

యే తు = ఎవరైతే, ఆత్మకారణాత్= తమ శరీరపోషణార్థము, పచంతి=పచనము చేయుచున్నారో, పాపాః=పాపులైన, తే=వారు, అఘం=పాపమును, భుంజతే=భుజించు చున్నారు, సంతః=సత్పురుషులు, యజ్ఞశిష్టాశినః= యజ్ఞశేషమును అనుభవించుచు, సర్వకిల్బిషైః= సమస్త పాపములనుండి, ముచ్యంతే=విముక్తులగుచున్నారు.

యజ్ఞశిష్టాన్నమును తిను శ్రేష్ఠపురుషులు అన్ని పాపముల నుండి ముక్తులయ్యెదరు. తమ శరీరపోషణకొఱకే ఆహారమును సిద్ధపఱచు కొను పాపులు పాపమునారగించినవారైవున్నారు.

14 అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్నసంభవః।

యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః।

అన్నాత్-భవంతి-భూతాని-పర్జన్యాత్-అన్నసంభవః

యజ్ఞాత్-భవతి-పర్జన్యః-యజ్ఞః-కర్మసముద్భవః

అన్నాత్=అన్నమువలన, భూతాని=ప్రాణులు, భవంతి=కలుగుచున్నవి, పర్జన్యాత్= మేఘమువలన, అన్నసంభవః= అన్నము కలుగుచున్నది, యజ్ఞాత్= యజ్ఞమువలన, పర్జన్యః= మేఘుడు, భవతి= కలుగుచున్నాడు, యజ్ఞః= యజ్ఞము, కర్మసముద్భవః= కర్మమువలన కలుగుచున్నది.

ప్రాణులన్నియు అన్నము నుండి జిన్మంచును. అన్నోత్పత్తి మేఘముల వలన ఏర్పడును. మేఘము యజ్ఞములవలన కలుగుతోంది.

15 కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్ ।

తస్మాత్ సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ ।

కర్మ-బ్రహ్మోద్భవం-విద్ధి-బ్రహ్మ-అక్షరసముద్భవం

తస్మాత్-సర్వగతం-బ్రహ్మ-నిత్యం-యజ్ఞే-ప్రతిష్ఠితం

కర్మ=కర్మము, బ్రహ్మోద్భవం= వేదము వలన ఉత్పన్నమైనదిగను, బ్రహ్మ=బ్రహ్మము, అక్షర సముద్భవం=అక్షరస్వరూపుని నుండి ఉత్పన్నమైనదిగను, విద్ధి=తెలిసికొనుము, తస్మాత్=అందువలన, సర్వగతం=సర్వవ్యాపకమైన, బ్రహ్మ = బ్రహ్మము, నిత్యం= సదా, యజ్ఞే= యజ్ఞమునందు, ప్రతిష్ఠితం = ప్రతిష్ఠితమై యున్నది.

సత్కర్మలు యజ్ఞములకు మూలములు. వేదములు సత్కర్మలకు మూలములు. వేదములు పరబ్రహ్మనుండి ఉద్భవించినవని తెలిసికొనుము. అందువలన సర్వవ్యాపకుడగు పరమాత్మ సర్వదా యజ్ఞములయందే ప్రతిష్ఠితుడై యున్నాడు.

16 ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః ।

అఘాయురింద్రియారామో మోఘం పార్థ స జీవతి ।

ఏవం-ప్రవర్తితం-చక్రం-న-అనువర్తయతి- ఇహ-యః

అఘాయుః- ఇంద్రియారామః-మోఘం-పార్థ-సః-జీవతి

పార్థ= అర్జునా, ఏవం= ఈ విధముగ, ప్రవర్తితం= ప్రవర్తింపబడిన, చక్రం = సృష్టి చక్రమును, ఇహ= ఈ లోకమునందు, యః = ఎవడు, న అనువర్తయతి= అనుసరించి జీవించడో, సః = వాడు, అఘాయుః= పాపమే ఆయువుగా గలవాడును, ఇంద్రియారామః= ఇంద్రియ విషయాసక్తుడునై, మోఘం= వ్యర్థముగా, జీవతి = జీవించుచున్నాడు.

ఓ అర్జునా! ఈప్రకారముగా కొనసాగుచున్న సృష్టిచక్రమునకు అనుకూలముగా ప్రవర్తింపనివాడు అనగా తన కర్తవ్యములను పాటింపక ఇంద్రియసుఖలోలుడైన వాడు పాపి. అట్టివాని జీవితము వ్యర్థము

17 యస్త్వాత్మరతిరేవ స్యాత్ ఆత్మతృప్తశ్చ మానవః।

ఆత్మన్యేవ చ సంతుష్టః తస్య కార్యం న విద్యతే ॥

యః-తు- ఆత్మరతిః- ఏవ-స్యాత్- ఆత్మతృప్తః - చ-మానవః

ఆత్మని - ఏవ -చ-సంతుష్టః-తస్య-కార్యం-న-విద్యతే

యః మానవః తు = ఎవడయితే, ఆత్మరతిః ఏవ = ఆత్మయందే ప్రీతిగలవాడు, ఆత్మతృప్తః చ = ఆత్మచేతనే తృప్తిని బొందువాడును, ఆత్మని ఏవ = ఆత్మయందే, సంతుష్టః చ = సంతోషపడువాడు, స్యాత్ = అగునో, తస్య = వానికి, కార్యం = కావలసిన పని, న విద్యతే = లేదు.

ఎవడు కేవలము ఆత్మయందే క్రీడించుచు ఆత్మయందే సంతుష్టుడై యుండునో, అట్టి జ్ఞానికి చేయదగిన కార్యమేదియులేదు.

18 నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన।

న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః ॥

న- ఏవ-తస్య-కృతేన-అర్థః-న-అకృతేన- ఇహ-కశ్చన

న-చ-అస్య-సర్వభూతేషు-కశ్చిత్-అర్థ వ్యపాశ్రయః

తస్య= అట్టివానికి, ఇహ= ఈ లోకమునందు, కృతేన= కర్మము చేయుటచేత, అర్థః=ప్రయోజనము, న ఏవ=లేనేలేదు, అకృతే న = కర్మము చేయకపోవుటచేత, కశ్చన= ఏమియును, న=లేదు, చ = మరియు, అస్య= ఇతనికి, సర్వభూతేషు = సర్వభూతముల యందును, అర్థవ్యపాశ్రయః= ప్రయోజనమును గోరిన ఆశ్రయము, కశ్చిత్= ఒకటియును, న = లేదు.

అట్టి మహాత్ముడు ఈ జగత్తునందు కర్మలు చేయుటవలన ప్రయోజనముగాని, చేయకుండుట వలనను దోషముగాని ఉండదు. అనగా అతనికి సర్వప్రాణులతోడను స్వార్థపరమైన సంబంధము ఏ విధముగను లేదు.

19 తస్మాదసక్తః సతతం కార్యం కర్మ సమాచర ।

అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః ॥

తస్మాత్-అసక్తః-సతతం-కార్యం-కర్మ-సమాచర

అసక్తః-హి- ఆచరన్-కర్మ-పరం- ఆప్నోతి-పూరుషః

తస్మాత్ = అందువలన, అసక్తః= ఫలాసక్తి లేనివాడవై, సతతం= ఎల్లప్పుడును, కార్యం=చేయదగిన, కర్మ = కర్మమును, సమాచర = లెస్సగా జేయుము, అసక్తతః= సంగత్వము లేనివాడై, కర్మ = కర్మమును, ఆచరన్ = చేయుచున్న, పూరుషః = పురుషుడు, పరం = మోక్షమును, ఆప్నోతి హి = పొందుచున్నాడు గదా.

అందువలన నీవు నిరంతరము ఫలాపేక్ష లేనివాడవై కర్తవ్య కర్మలను చక్కగా ఆచరింపుము. ఫలాపేక్ష వీడి కర్మలను సదా ఆచరించు మనుష్యునకు పరమాత్మ ప్రాప్తి కలుగును.

20 కర్మణైవ హి సంసిద్ధిమ్ ఆస్థితా జనకాదయః ।

లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి ॥

కర్మణా- ఏవ-హి - సంసిద్ధిం- ఆస్థితాః-జనకాదయః

లోకసంగ్రహం- ఏవ-అపి-సంపశ్యం-కర్తుం అర్హసి

జనకాదయః= జనకుడు మొదలగువారు, కర్మణా ఏవ=కర్మద్వారానే, సంసిద్ధిం = సంసిద్ధిని, ఆస్థితాః హి = పొందిరిగదా, లోకసంగ్రహం ఏవ అపి = లోక కళ్యాణమునే, సంపశ్యన్ = లెస్సగా విచారించువాడవై, కర్తుం = కర్మ చేయుటకు, అర్హసి = తగియున్నావు.

జనకుడు మున్నగువారు ఆసక్తి రహితముగా కర్మలను ఆచరించుటవలననే పరమసిద్ధిని పొందిరి. కావున నీవును లోకహితార్థమై కర్మలను చేయవలయును.

21 యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః ।

స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ॥

యత్-యత్- ఆచరతి-శ్రేష్ఠః-తత్-తత్- ఏవ-తరః-జనః

సః-యత్-ప్రమాణం-కురుతే-లోకః - తత్-అనువర్తతే

యత్ యత్= ఎద్దానిని, శ్రేష్ఠః= శ్రేష్ఠుడు, ఆచరతి = ఆచరించునో, తత్తత్ ఏవ = అద్దానినే, ఇతరః = ఇతరమ్మైన, జనః=జనము, (చేయును), సః=అతడు, యత్ = ఏది, ప్రమాణం = ప్రమాణముగ, కురుతే = చేయునో, లోకః=లోకము, తత్=దానిని, అనువర్తతే= అనుసరించుచున్నది.

శ్రేష్ఠుడైన పురుషుడు ఏది ఆచరించునో ఇతరులును దానిని అనుసరింతురు. అనగా ఏ ప్ర మా ణము అతడు నిల్పినో ఇతరులు గ్రహింతురు.

22 న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన ।

నానవాప్తమవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి ॥

న-మే-పార్థ-అస్తి-కర్త వ్యం-త్రిషు-లోకేషు-కించన

న-అనవాప్తం-అవాప్తవ్యం-వర్తే- ఏవ-చ- కర్మణి

పార్థ=అర్జునా, మే = నాకు, త్రిషు లోకేషు = ముల్లోకములయందును, కర్తవ్యం= చేయదగినది, కించన= కొంచెమ్మైనను, న అస్తి=లేదు, అనవాప్తం =పొందబడనిదియు, అవాప్తవ్యం = పొందవలసినదియు, న=లేదు, కర్మణి = కర్మమునందే, వర్తే ఏవ చ= ఉన్నానుగదా.

ఓ అర్జునా! ఈ ముల్లోకములయందును నాకు కర్తవ్యము అనునదియే లేదు. అట్లే పొందదగిన వస్తువులలో ఏదియును నేను పొందనిదియును లేదు. ఐనను నేను కర్మలను చేయుచునే ఉన్నాను.

23 యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః ।

మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః ॥

యది-హి-అహం-న-వర్తేయం-జాతు-కర్మణి-అతంద్రితః

మమ-వర్త్మ-అనువర్తన్తే-మనుష్యాః-పార్థ-సర్వశః

పార్థ=అర్జునా, అహం = నేను, జాతు = ఒకవేళ, అతంద్రితః= అప్రమత్తుడనై, కర్మణి= కర్మయందు, న వర్తేయం యది= ప్రవర్తింపకుందునేని, మనుష్యాః= మనుజులు, సర్వశః = సర్వవిధములను, మమ = నాయొక్క, వర్త్మ=మార్గమును, అనువర్తంతే హి = అనుసరించి ప్రవర్తింతురు గదా

ఓ పార్థా! ఎప్పుడైనను నేను సావధానుడనై కర్మలయందు ప్రవర్తింపకున్నచో లోకమునకు గొప్పహాని వాటిల్లును. ఎందుకనగా మనుష్యులందరును సర్వ విధముల నా మార్గమునే అనుసరించుచున్నారు.

24 ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహమ్ ।

సంకరస్య చ కర్తా స్యామ్ ఉపహన్యామిమాః ప్రజాః ॥

ఉత్సీదేయుః - ఇమే-లోకాః-న-కుర్యాం-కర్మ-చేత్-అహం

సంకరస్య-చ-కర్తా-స్యాం- ఉపహన్యాం- ఇమాః-ప్రజాః

అహం=నేను, కర్మ=కర్మమును, న కుర్యాం చేత్=చేయనిచో, ఇమే = ఈ, లోకాః= లోకములు, ఉత్సీదేయుః = నశించును, సంకరస్య చ = వర్ణసంకరమునకు, కర్తా = కర్తను, స్యాం = అగుదును, ఇమాః = ఈ, ప్రజాః = జనులను, ఉపహన్యాం = చెడగొట్టినవాడనగుదును.

నేను కర్మలను ఆచరించుట మానినచో ఈ లోకములన్నియును నశించును. అంతేగాదు. లోకములందు అల్లకల్లోలములు ఏర్పడును. ప్రజానష్టము వాటిల్లును. అప్పుడు అందులకు నేనే కారకుడనయ్యెదను.

25 సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత ।

కుర్యాద్విద్వాంస్తథాసక్తః చికీర్షుర్లోకసంగ్రహమ్ ॥

సక్తాః-కర్మణి-అవిద్వాంసః-యథా-కుర్వంతి-భారత

కుర్యాత్-విద్వాన్-తథా-అసక్తః-చికీర్షుః-లోకసంగ్రహం

భారత= అర్జునా, అవిద్వాంసః= పామరుడు, కర్మణి=కర్మయందు, సక్తాః=ఫలాపేక్ష కలిగి, యథా = ఎటుల, కుర్వంతి=చేయుచున్నారో, తథా=అట్లే, విద్వాన్= జ్ఞాని, లోకసంగ్రహం = లోకసంగ్రహమును, చికీర్షుః= చేయగోరినవాడై, అసక్తః= ఫలాపేక్ష లేక, కుర్యాత్ = చేయవలెను.

ఓ అర్జునా! అజ్ఞానులు కర్మలయందు ఆసక్తులై వాటిని ఆచరించినట్లుగా జ్ఞాని కూడా లోకహితార్థమై ఫలాపేక్షలేక కర్మలను చేయవలెను.

26 న బుద్ధిభేదం జనయేత్ అజ్ఞానాం కర్మసంగినామ్ ।

జోషయేత్ సర్వకర్మాణి విద్వాన్ యుక్తః సమాచరన్ ॥

న-బుద్ధిభేదం -జనయేత్-అజ్ఞానాం-కర్మసంగినాం

జోషయేత్ = సర్వకర్మాణి-విద్వాన్-యుక్తః-సమాచరన్

కర్మసంగినాం=కర్మఫలాసక్తులైన, అజ్ఞానాం=పామరులకు, బుద్ధిభేదం= బుద్ధిసంశయమును, న జనయేత్=పుట్టింపగూడదు, యుక్తః=యోగయుక్తుడైన, విద్వాన్= జ్ఞాని, సర్వకర్మాణి= సమస్త కర్మములను, సమాచరన్=చక్కగా ఆచరించుచున్నవాడై, జోషయేత్ = చేయింపవలయును.

పరమాత్మస్వరూపమునందు నిశ్చలస్థితిని పొందిన జ్ఞాని శాస్త్రవిహిత కర్మలను ఫలాసక్తితో ఆచరించు అజ్ఞానులబుద్ధులను భ్రమకులోనుచేయరాదు. అనగా కర్మలయందు వారికి అశ్రద్ధను కలిగింపరాదు. పైగా తానుకూడ శాస్త్రవిహితములైన సమస్తకర్మలను చక్కగా చేయుచు వారితోగూడ అట్లే చేయింపవలెను.

27 ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః ।

అహంకారవిమూఢాత్మా కర్తాఽహమితి మన్యతే ॥

ప్రకృతేః-క్రియమాణాని-గుణైః-కర్మాణి-సర్వశః

అహంకార విమూఢాత్మా-కర్తా-అహం- ఇతి-మన్యతే

ప్రకృతేః = ప్రకృతియొక్క, గుణైః = గుణములచేత, సర్వశః= నానావిధములుగను, క్రియమాణాని = చేయబడుచున్న, కర్మాణి = కర్మలను, అహం = నేను, కర్తా ఇతి = చేయువాడనని, అహంకార విమూఢాత్మా =అహంకారముచేత వివేకమును కోల్పోయినవాడు, మన్యతే = తలచుచున్నాడు.

వాస్తవముగా కర్మలన్నియును అన్నివిధముల ప్రకృతి గుణముల ద్వారానే చేయబడుచుండును. అహంకార విమూఢాత్ముడు ఈ కర్మలకు నేనే కర్తను అని భావించుచున్నాడు.

28 తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః ।

గుణా గుణేషు వర్తంత ఇతి మత్వా న సజ్జతే ॥

తత్త్వవిత్-తు-మహాబాహో-గుణకర్మ విభాగయోః।

గుణాః-గుణేషు-వర్తంతే- ఇతి -మత్వా - న-సజ్జతే

మహాబాహో = అర్జునా, గుణకర్మ విభాగయోః = గుణకర్మముల విభజనయొక్క, తత్త్వవిత్ తు = జ్ఞాని, గుణాః = గుణములు, గుణేషు = ఇంద్రియ విషయములందు, వర్తంతే ఇతి = ప్రవర్తించుచున్నవని, మత్వా = తలచి, న సజ్జతే = ఆసక్తి నొందడు.

ఓ మహాబాహో ! అర్జునా! గుణవిభాగతత్త్వమును, కర్మవిభాగ తత్త్వమును తెలిసికొన్న జ్ఞానయోగి గుణములే గుణములయందు ప్రవర్తిల్లుచున్నవని భావించి, వాటియందు ఆసక్తి నొందడు.

29 ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జంతే గుణకర్మసు ।

తానకృత్స్నవిదో మందాన్ కృత్స్నవిన్న విచాలయేత్ ॥

ప్రకృతేః- గుణసమ్మూఢాః - సజ్జంతే-గుణకర్మసు

తాన్-అకృత్స్నవిదః-మందాన్-కృత్స్నవిత్-న-విచాలయేత్

ప్రకృతేః = ప్రకృతియొక్క, గుణసమ్మూఢాః=గుణములచే సమ్మోహమును బొందినవారలై, గుణకర్మసు = గుణకర్మములయందు, సజ్జంతే = ఆసక్తులగుచున్నారు, అకృత్స్నవిదః=విజ్ఞులుకాని, మందాన్=మందమతులైన, తాన్ = వారిని, కృత్స్నవిత్ = విజ్ఞుడు, న విచాలయేత్= చలింపజేయగూడదు.

ప్రకృతిగుణములచే పూర్తిగా మోహితులైన మనుష్యులు ఆ గుణములయందును, కర్మలయందును మిక్కిలి ఆసక్తులగుదురు. అట్టి కర్మసంగులగు అల్పజ్ఞులను, మందబుద్ధులైన అజ్ఞానులను పూర్తిగా తెలిసిన జ్ఞానియైనవాడు భ్రమకు గురిచేయరాదు.

30 మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా ।

నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః ॥

మయి-సర్వాణి-కర్మాణి-సంన్యస్య-అధ్యాత్మ చేతసా

నిరాశీః-నిర్మమః-భూత్వా-యుధ్యస్వ-విగతజ్వరః

సర్వాణి-సమస్తమైన, కర్మాణి=కర్మములను, మయి = నాయందు, అధ్యాత్మచేతసా=ధ్యానచిత్తముతో, సంన్యస్య = ఉంచి, నిరాశీః= ఆశ లేనివాడవును, నిర్మమః=మమకారము లేనివాడవును, విగతజ్వరః=సంతాపరహితుడవును, భూత్వా = అయి, యుధ్యస్వ= యుద్ధముచేయుము.

సమస్త కర్మలు నాయందు సమర్పించి, ఆశగాని, మమకారముగాని లేనివాడవై నిర్భయముగా యుద్ధము చేయుము.

Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

31 యే మే మతమిదం నిత్యమ్ అనుతిష్ఠంతి మానవాః ।

శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతే తేఽపి కర్మభిః ॥

యే-మే-మతం - ఇదం-నిత్యం-అనుతిష్ఠంతి-మానవాః

శ్రద్ధావంతః-అనసూయంతః-ముచ్యంతే-అపి-కర్మభిః

శ్రద్ధావంతః=శ్రద్ధగలవారును, అనసూయంతః=అసూయలేనివారును, యేమానవాః= ఏ మనుజులు, మే = నాయొక్క, ఇదం మతం = ఈ అభిప్రాయమును, నిత్యం=సదా, అనుతిష్ఠంతి= అనుసరించుచున్నారో, తే అపి = వారుగూడ, కర్మభిః= కర్మలచేతను, ముచ్యంతే = విడువబడుచున్నారు.

శ్రద్ధాయుక్తులై అసూయలేనివారై నా ఈ మతమును అనుసరించు మానవులుగూడ సమస్త కర్మబంధముల నుండి విడివడుచున్నారు.

32 యే త్వేతదభ్యసూయంతో నానుతిష్ఠంతి మే మతమ్ ।

సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః ॥

యే-తు- ఏతత్-అభ్యసూయంతః-న-అనుతిష్ఠంతిః-మే-మతం

సర్వజ్ఞాన విమూఢాన్-తాన్-విద్ధి-నష్టాన్-అచేతసః

యే తు- ఎవరయితే, మే = నాయొక్క, ఏతత్ మతం= ఈ అభిప్రాయమును, అభ్యసూయంతః=అసూయగలవారై, న అనుతిష్ఠంతి= అనుసరింపరో, అచేతసః= మూర్ఖులను, సర్వజ్ఞానవిమూఢాన్ = సర్వజ్ఞానశూన్యులను అగు, తాన్= వారిని, నష్టాన్= భ్రష్టులుగను, విద్ధి = గ్రహించుము.

ఈ ఉపదేశమును అనుసరింపని మూర్ఖులు సమస్త ప్రాపంచిక విషయములయందును మోహితులై భ్రష్టులై, కష్టనష్టముల పాలయ్యెదరని గ్రహింపుము.

33 సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతేః జ్ఞానవానపి।

ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి ॥

సదృశం-చేష్టతే-స్వస్యాః-ప్రకృతేః-జ్ఞానవాన్-అపి

ప్రకృతిం-యాంతి-భూతాని-నిగ్రహః-కిం-కరిష్యతి

జ్ఞానవాన్ అపి =జ్ఞానవంతుడుకూడా, స్వస్యాః=తనయొక్క, ప్రకృతేః=ప్రకృతికి, సదృశం =సమానముగునటుల, చేష్టతే = నడచుకొనుచున్నాడు, భూతాని = ప్రాణులు, ప్రకృతిం = ప్రకృతిని, యాంతి = పొందుచున్నవి, నిగ్రహః= నిగ్రహము, కిం = ఏమి, కరిష్యతి = చేయగలదు.

సమస్త ప్రాణులును తమ తమ ప్రకృతులను అనుసరించి స్వభావములకు లోబడి కర్మలు చేయుచుండును. జ్ఞానియు తన ప్రకృతిని అనుసరించియే క్రియలను ఆచరించును. కావున నిగ్రహమేమి చేయగలదు.

34 ఇంద్రియస్యేంద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ।

తయోర్న వశమాగచ్ఛేత్ తౌ హ్యస్య పరిపంథినౌ ॥

ఇంద్రియస్య- ఇంద్రియస్య-అర్థే-రాగద్వేషౌ-వ్యవస్థితౌ

తయోః-న-వశం- ఆగచ్ఛేత్-తౌ-హి-అస్య-పరిపంథినౌ

ఇంద్రియస్య = ఇంద్రియమునకు, ఇంద్రియస్య అర్థే = ఇంద్రియ విషయమునందు, రాగద్వేషౌ= రాగద్వేషములు, వ్యవస్థితౌ = ఏర్పడియున్నవి, తయోః= ఆ రాగద్వేషములకు, వశం= వశమును, న ఆగచ్ఛేత్ = పొందగూడదు, తౌ = ఆ రాగద్వేషములు, అస్య = ఈ జ్ఞానికి, పరిపంథినౌ హి = శత్రువులు గదా.

ప్రతి ఇంద్రియార్థమునందును రాగద్వేషములు దాగియున్నవి. మనుష్యుడు ఈ రెండింటికిని వశము కాకూడదు. ఏలనన ఈ రెండే మానవుని శ్రేయస్సునకు విఘ్నకారకములు, ప్రబలశత్రువులుగదా!

35 శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్ ।

స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః ॥

శ్రేయాన్-స్వధర్మః-విగుణః-పరధర్మాత్-స్వనుష్ఠితాత్

స్వధర్మే-నిధనం-శ్రేయః-పరధర్మః-భయావహః

స్వనుష్ఠితాత్=బాగుగా ఆచరింపబడిన, పరధర్మాత్=పరధర్మము కంటెను, విగుణః= గుణరహితమైన, స్వధర్మః=తనధర్మము, శ్రేయాన్ = మేలైనది, స్వధర్మే=స్వధర్మము నందు, నిధనం= చావు, శ్రేయః= మంచిది, పరధర్మః= అన్యమైన ధర్మము, భయావహః=భయంకరమైనది.

పరధర్మమునందు ఎన్నో సుగుణములు ఉన్నను స్వధర్మమునందు అంతగా సుగుణములు లేకున్నను చక్కగా అనుష్ఠింపబడు ఆ పరధర్మముకంటెను స్వధర్మాచరణమే ఉత్తమము. స్వధర్మాచరణమునందు మరణించుటయు శ్రేయస్కరమే. పరధర్మాచరణము భయంకరమైనది.

అర్జున ఉవాచ

36 అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః ।

అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః ॥

అథ-కేన-ప్రయుక్తః-అయం-పాపం-చరతి-పూరుషః

అనిచ్ఛన్-అపి-వార్ష్ణేయ-బలాత్- ఇవ-నియోజితః

వార్ష్ణేయ = కృష్ణా, అథ = అట్లైన, అయం = ఈ, పూరుషః= పురుషుడు, అనిచ్ఛన్ అపి = ఇష్టములేనివాడైనను, బలాత్= బలవంతముగను, నియోజితః ఇవ = నియమింపబడిన వానివలె, కేన = దేనిచేత, ప్రయుక్తః= ప్రేరేపింపబడినవాడగుచు, పాపం = పాపమును, చరతి = చేయుచున్నాడు.

అర్జునుడు పలికెను - ఓ కృష్ణా! మానవుడు తనకు ఇష్టము లేకున్నను బలాత్కారముగా దేని ప్రభావముచే ప్రేరితుడై పాపములను చేయుచున్నాడు?

Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

శ్రీభగవాన్ ఉవాచ

37 కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః।

మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్ ॥

కామః- ఏషః-క్రోధః- ఏషః - రజోగుణ సముద్భవః

మహాశనః-మహాపాప్మా-విద్ధి - ఏనం- ఇహ- వైరిణం

ఏషః= ఇది, రజోగుణసముద్భవః = రజోగుణమువలన గలిగిన, కామః = కామము, ఏషః = ఇది, క్రోధః= క్రోధము, మహాశనః = తృప్తినొందనిది, మహాపాప్మా = గొప్ప పాపముగలది, ఏనం = దీనిని, ఇహ= ఈ యోగమునందు, వైరిణం= శత్రువుగా, విద్ధి = తెలిసికొనుము.

శ్రీభగవానుడు పలికెను - రజోగుణమునుండి ఉత్పన్నమగునదే కామము. ఇదియే క్రోధరూపముగా మారును. ఇది తృప్తిలేనిది. పైగా అంతులేని పాపకర్మాచరణములకు ఇదియే ప్రేరకము. కనుక ఈ కామము మోక్షమునకు పరమశత్రువుగా ఎఱుంగుము.

38 ధూమేనావ్రియతే వహ్నిః యథాదర్శో మలేన చ।

యథోల్బేనావృతో గర్భః తథా తేనేదమావృతమ్ ॥

ధూమేన - ఆవ్రియతే - వహ్నిః -యథా- ఆదర్శః - మలేన-చ

యథా - ఉల్బేన - ఆవృతః - గర్భః -తథా-తేన- ఇదం - ఆవృతం

యథా = ఏ విధముగా, ధూమేన - పొగచేత, వహ్నిః = అగ్ని, ఆవ్రియతే = కప్పబడుచున్నదో, యథా = ఏవిధముగా, ఆదర్శః చ = అద్దము, మలేన = మాలిన్యముచేత, ఉల్బేన = మావిచేత, గర్భః = శిశువు, ఆవృతః = కప్పబడుచున్నదో, తథా = ఆ రీతిగనే, తేన = దానిచేత, ఇదం = ఇది, ఆవృతం = కప్పబడినది.

పొగచే అగ్నియు, మురికిచే అద్దము, మావిచే గర్భము కప్పివేయబడునట్లు, జ్ఞానము కామముచే కప్పబడి యుండును.

39 ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా ।

కామరూపేణ కౌంతేయ దుష్పూరేణానలేన చ ॥

ఆవృతం- జ్ఞానం - ఏతేన- జ్ఞానినః-నిత్యవైరిణా

కామరూపేణ - కౌంతేయ-దుష్పూరేణ-అనలేన-చ

కౌంతేయ=అర్జునా, దుష్పూరేణ = నింపశక్యముకానిదియును, అనలేన చ = అగ్ని వంటిదియును, కామరూపేణ = కామరూపమైనదియును, జ్ఞానినః = జ్ఞానికి, నిత్యవైరిణా= నిత్యశత్రువును అగు, ఏతేన = దీనిచేతను, జ్ఞానం=జ్ఞానము, ఆవృతం= కప్పబడియున్నది.

ఓ అర్జునా ! కామము అగ్నితో సమానమైనది. అది ఎన్నటికిని చల్లారదు. జ్ఞానులకు అది నిత్య శత్రువు. అది మనుష్యుని జ్ఞానమును వేయనున్నది.

40 ఇంద్రియాణి మనో బుద్ధిః అస్యాధిష్ఠానముచ్యతే ।

ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినమ్ ॥

ఇంద్రియాణి-మనః-బుద్ధిః-అస్య-అధిష్ఠానం- ఉచ్యతే

ఏతైః-విమోహయతి- ఏషః-జ్ఞానం- ఆవృత్య- దేహినం

అస్య= ఈ కామమునకు, ఇంద్రియాణి = ఇంద్రియములు, మనః= మనస్సు, బుద్ధిః= బుద్ధియును, అధిష్ఠానం = ఆధారముగా, ఉచ్యతే = చెప్పబడుచున్నది, ఏషః= ఇది, ఏతైః = వీనిచేత, జ్ఞానం = జ్ఞానమును, ఆవృత్య = కప్పి, దేహినం = పురుషుని, విమోహయతి = మోహపెట్టుచున్నది.

కామమునకు ఇంద్రియములు, మనస్సు, బుద్ధి నివాసస్థానములు. ఈ కామము మనో బుద్ధీంద్రియముల ద్వారా జ్ఞానమును కప్పివేసి, జీవాత్మను మోహితునిగా చేయును.

41 తస్మాత్ త్వమింద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ।

పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్ ॥

తస్మాత్ -త్వం- ఇంద్రియాణి - ఆదౌ-నియమ్య- భరతర్షభ

పాప్మానం - ప్రజహి-హి- ఏనం-జ్ఞాన విజ్ఞాన నాశనం

భరతర్షభ = అర్జునా, తస్మాత్ = అందువలన, త్వం = నీవు, ఆదౌ - మొదట, ఇంద్రియాణి = ఇంద్రియములను, నియమ్య = నియమించి, జ్ఞాన విజ్ఞాన నాశనం = జ్ఞానవిజ్ఞానములను నాశనము చేయునట్టి, పాప్మానం = పాపవంతమునైన, ఏనం = దీనిని, ప్రజహి హి = విడువుము.

కావున ఓ అర్జునా ! మొదట ఇంద్రియములను వశపఱచుకొనుము. పిదప జ్ఞానవిజ్ఞానములను నశింపజేయునట్టి మహాపాపియైన ఈ కామమును అవశ్యముగా సర్వశక్తులనొడ్డి పూర్తిగా విడువుము.

42 ఇంద్రియాణి పరాణ్యాహుః ఇంద్రియేభ్యః పరం మనః।

మనసస్తు పరా బుద్ధిః యో బుద్ధేః పరతస్తు సః ॥

ఇంద్రియాణి-పరాణి- ఆహుః - ఇంద్రియేభ్యః - పరం-మనః

మనసః-తు-పరా-బుద్ధిః-యః-బుద్ధేః-పరతః-తు-సః

ఇంద్రియాణి - ఇంద్రియములు, పరాణి = గొప్పవి, ఇంద్రియేభ్యః= ఇంద్రియముల కంటెను, మనః = మనస్సు, పరం = గొప్పది, మనసః తు= మనస్సుకంటెను, బుద్ధిః= బుద్ధి, పరా = గొప్పది, యః తు= ఎవడయితే, బుద్ధేః = బుద్ధికంటెను, పరతః = గొప్పవాడో, సః = వాడేయని, ఆహుః = చెప్పుదురు.

స్థూలశరీరముకంటెను ఇంద్రియములు గొప్పవి. ఇంద్రియముల కంటెను మనస్సు, దానికంటెను బుద్ధి గొప్పది. ఆ బుద్ధి కంటెను మిక్కిలి గొప్పది, సూక్ష్మమైనది ఆత్మ.

Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770

43 ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా ।

జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ॥

ఏవం - బుద్ధేః -పరం-బుద్ధ్వా-సంస్తభ్య- ఆత్మానం- ఆత్మనా

జహి- శత్రుం-మహాబాహో- కామరూపం - దురాసదం

మహాబాహో= అర్జునా, ఏవం = ఈవిధముగా, బుద్ధేః= బుద్ధికంటెను,పరం = శ్రేష్ఠమైన దానిని, బుద్ధ్వా = తెలుసుకొని, ఆత్మానం = తనను, ఆత్మనా = ఆత్మచేతను, సంస్తభ్య= నియమించి, కామరూపం = కామస్వరూపమైన, దురాసదం = జయింపశక్యముగాని, శత్రుం = శత్రువును, జహి = సంహరింపుము.

ఈ విధముగా బుద్ధికంటెను ఆత్మ అతీతమైనదని తెలిసికొని, ఓ మహాబాహో! బుద్ధిద్వారా మనస్సును వశపఱచుకొని, జయింపశక్యముకాని శత్రువైన కామమును సంహరింపుము.

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు

బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే కర్మయోగో నామ

తృతీయోఽధ్యాయః

Email : care@srichalapathirao.com Ph : +91 9886265225 / +91 8008539770